# పోలీసు ఉద్యోగాల్లో స్వల్ప మార్పులు

- **మహిళలు, పురుషులకు వేర్వేరుగా కేటాయించిన పోస్టులు విలీనం**

ఈనాడు – అమరావతి

**ఆం**ధ్రప్రదేశ్‌లో పోలీసు ఉద్యోగాల భర్తీకి రాష్ట్ర స్థాయి పోలీసు నియామక మండలికి అధికార మిస్తూ లోగడ జారీ చేసిన ఉత్తర్వుల్లోని అనుబంధ భాగాన్ని సవరిస్తూ ఆర్థిక శాఖ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత జారీ చేసిన ఉత్తర్వుల్లో 5991 పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతించింది. వీటిలో మహిళలు, పురుషులకు సంబంధించి వేర్వేరుగా ఎస్సై, కానిస్టేబుళ్ల పోస్టుల వివరాలను పేర్కొంది. పోలీసు నియామక ప్రక్రియకు సవరణలు తీసుకొస్తూ ఇటీవల హోంమంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వాటిలో సివిల్ విభాగంలో 33 1/3 శాతం, ఏఆర్ విభాగంలో 20 శాతం మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో గతంలో మహిళలకు, పురుషులకు వేర్వేరుగా కేటాయించిన పోస్టులను విలీనం చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. తాజా ఉత్తర్వుల్లో మొత్తం 5650 పోస్టులను భర్తీ చేసేందుకు అనుమతిస్తున్నట్లు ఆర్థిక శాఖ పేర్కొంది. మారిన ఉద్యోగాల వివరాలివి.

**ఏపీ డీజీపీ:** ★ సివిల్ ఎస్సైలు-355, ★ సివిల్ కానిస్టేబుళ్లు-2432, ★ ఏఆర్ఎస్సైలు-113, ★ కానిస్టేబుళ్లు-738

**ఏపీఎస్పీ:** ఆర్ఎస్సై-209

**ఫింగర్ ప్రింట్ బ్యూరో:** ఏఎస్సై-13

**పీటీవో:** కానిస్టేబుల్ కమ్ డ్రైవర్-134, ★ కానిస్టేబుల్ (మెకానిక్)-25

**కమ్యూనికేషన్స్:** కానిస్టేబుళ్లు-494, ★ ఎస్సైలు-15

**ఎస్ఏఆర్.సీపీఎల్:** ఎస్సై-9

**విజయవాడ కమిషనరేట్:** సివిల్ కానిస్టేబుల్-324, ★ ఏఆర్ కానిస్టేబుల్-212

**గుంటూరు గ్రామీణం, తుళ్లూరుతో కలిసి:** సివిల్ కానిస్టేబుల్-405, ★ ఏఆర్ కానిస్టేబుల్-97

**గుంటూరు అర్బన్ :** సివిల్ కానిస్టేబుల్-55, ★ ఏఆర్ కానిస్టేబుల్-20.